

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్

వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 14, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :24 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00



## ఆశా అంత్యక్రియల్లో పాల్గొన్న సినీ ప్రముఖులు

ఆశా భోస్లే గళ విన్యాసాలకు అభిమానులు కాని వారుండరు. ఒక్కసారి ఆశా గాత్రంతో స్నేహం చేస్తే చాలు ఆ మధురం మనల్ని వెంటాడుతూనే ఉంటుందని ప్రతీతి. ఆశా గళం నుండి జాలువారిన సినిమా గీతాలు, గజల్స్, భజన్స్, పాప్ సాంగ్స్, ఫోక్ సాంగ్స్, శాస్త్రీయ సంగీతం- అన్నీ భారతీయ సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.


2



## హోర్ముజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలతో గ్లోబల్ ట్రేడ్‌పై చైనా ఆందోళన

ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి ) కేంద్రంగా అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ జలసంధిపై నౌకాదళ దిగ్బంధనాన్ని ప్రకటిస్తామని హెచ్చరించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది.

2




2

## మంగ్లీ కేసు: అడ్వకేట్ సుబ్బారావుకు డ్రంకెన్ టెస్ట్.. పోలీసులు ఏమన్నారంటే.?

: ప్రముఖ గాయని మంగ్లీ కేసులో బాధితుల తరపున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు ఈరోజు (సోమవారం) ఉదయం వచ్చా రు. ఈ క్రమంలో ఆయనకు పోలీసులు డ్రంకెన్ టెస్ట్ చేశారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ క్లారిటీ ఇచ్చారు.

# 21వ శతాబ్దం మహిళలదే..

కొత్త చరిత్రను లిఖించనున్నాం

పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట

మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం

చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోం దని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.

వార్త 2లో







## పోలింగ్ సెంటర్లలో బయోమెట్రిక్..

### కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు..

దొంగ ఓట్లను అరికట్టేందుకు పోలింగ్ స్టేషన్లలో ఫింగర్, ఐరిస్ బయోమెట్రిక్స్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకుడు, అడ్వకేట్ ఆశిష్ కుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై సోమవారం ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చీ తేల్చిచెప్పారు.

వార్త 2లో

## ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం

### టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు

పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు.

2



## సమ్మెపై ఆలోచించండి.. తొందరపడొద్దు

### మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్( స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

2



## ఢిల్లీ, కేరళ టూర్లు ఆపి.. రైతుల కష్టాలపై రివ్యూ చేయ్యండి: హరీష్ ఫైర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి ఫైరయ్యారు. సిఎం రేవంత్.. ఢిల్లీ, కేరళ టూర్లు ఆపి రైతుల కష్టాల మీద రివ్యూ చేయాలన్నారు. సోమవారం(ఏప్రిల్ 13) సంగారెడ్డి నియోజకవర్గం, సదాశివపేట రైతు సేవా కేంద్రం లోని శనగల కొనుగోలు కేంద్రాన్ని హరీష్ రావు సందర్శించి..రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు తమ శనగలు కొనడం లేదని తమ దృష్టికి తీసుకురావడంతో, ఇక్కడి డీసీఎంఎస్



సెంటర్ కు రావడం జరిగిందని.. రైతులను, నిర్వాహకులను అడిగితే కోటా అయిపోయిందని చెబుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతోందని విమర్శించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదని, ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు గల్లీకి తక్కువ.. ఢిల్లీకి ఎక్కువ అన్నట్లుగా తయారయ్యారని ఎద్దేవా చేశారు. గాలి మోటార్లలో తిరుగుతూ కేరళ, ఢిల్లీ పర్యటనల్లో ఉన్న బిజీలో వారికి రైతుల కష్టాలు పట్టడం లేదని మండిపడ్డారు.

## సిఎం భార్యపై సంచలన ఆరోపణలు.. సుప్రీంను ఆశ్రయించిన ప్రభుత్వం

2





# 21వ శతాబ్దం మహిళలదే..

## పోలింగ్ సెంటర్లలో బయోమెట్రిక్..

### కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు..

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

దొంగ ఓట్లను అరికట్టేందుకు పోలింగ్ స్టేషన్లలో ఫింగర్, ఐరిస్ బయోమెట్రిక్స్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకుడు, అడ్వకేట్ ఆశిష్ కుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై సోమవారం ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చీ తేల్చిచెప్పారు.అయితే.. తదుపరి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకంటే ముందే బయోమెట్రిక్ అనుసరించడం సమంజసమేనా అనే అంశాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ మేరకు భారత ఎన్నికల సంఘంతో పాటు కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు జారీ చేశారు. మొదట ఈ పిటిషన్‌పై విచారణ జరపటానికి ధర్మాసనం అంగీకరించలేదు. ఎలక్షన్ కమిషన్ దగ్గరకు వెళ్లమని పిటిషనర్‌కు న్యాయమూర్తులు సూచించారు. తాను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల గురించి మాట్లాడటం లేదని పిటిషనర్ తెలిపారు. దీంతో న్యాయమూర్తులు పటిషన్‌పై విచారణకు అంగీకరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో బయోమెట్రిక్ విధానాన్ని అనుసరించవచ్చా లేదా అన్నదానిపై పరిశీలన చేయాలన్నారు.

## కొత్త చరిత్రను లిఖించనున్నాం

### పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోం దని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు.

21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 2029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా



అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవ ుతుందని పేర్కొన్నారు. 'మహిళా సాధికారతా బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నుంచి అమలు చేయాలనే ఏకగ్రీవ డిమాండ్ ఉంది. 2029 గడువును దృష్టిలో ఉంచుని దీనిపై సమగ్ర చర్చను ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చేపట్టనున్నాం' అని మోదీ తెలిపారు. పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలని ఆ లేఖలో కోరారు.

## ఆశా అంత్యక్రియల్లో పాల్గొన్న సినీ ప్రముఖులు

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

ఆశా భోస్లే గళ విన్యాసాలకు అభిమానులు కాని వారుండరు. ఒక్కసారి ఆశా గాత్రంతో స్నేహం చేస్తే చాలు ఆ మధురం మనల్ని వెంటాడుతూనే ఉంటుందని ప్రతీతి. ఆశా గళం నుండి జాలువారిన సినిమా గీతాలు, గజల్స్, భజన్స్, పాప్ సాంగ్స్, ఫోక్ సాంగ్స్, శాస్త్రీయ సంగీతం– అన్నీ భారతీయ సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 12000 పాటలు పాడి 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' లో చోటు దక్కించుకున్నారు ఆశా. మేరునగ సమానురాలయిన అక్క లతా మంగేష్కర్ గానవైభవం సాగుతూ ఉండగానే ఆశా తనదైన బాణీ పలికించడం విశేషం. అక్క ఛాయ నుండి బయటపడి తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించారు ఆశా. రెండు సార్లు ఉత్తమగాయనిగా నేషనల్ అవార్డు అందుకున్న ఆశా భోస్లే కీర్తి కిరీటంలో 'పద్మవిభూషణ్'తో పాటు పలు అవార్డులు రత్నాల్లా వెలుగుతూనే ఉన్నాయి. ఆ వెలుగును మనకు వదిలేసి మరలిరాని లోకాలకు తరలిపోయారు ఆశా. ఆమె పంచిన మధురాన్ని మననం చేసుకుంటూ అభిమానులు బాధను దిగమింగారు.భారతీయ సినిమా ప్రపంచంలో గానకోకిలగా రాజ్యమేలిన లతా మంగేష్కర్ చెల్లెలిగా ఆశా గానం ఆరంభమైంది. అయితే అక్క ప్రభావం తనపై పడకుండా జాగ్రత్త పడుతూనే ఆశా గళవిన్యాసాలు సాగాయి. అందుకు ఆమె భర్త గణపత్ రావ్ భోస్లే సహాయ సహకారాలు మరువలేనివి. ఇక ఓ.పి.నయ్యర్ స్వరకల్పనలో ఆశా గాత్రంలో జాలువారిన గీతాలు అభిమానులను కట్టిపడేశాయి. భోస్లే మరణానంతరం ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.డి. బర్మన్‌ను వివాహమాడిన తరువాత కూడా ఆశా భోస్లే గాన విన్యాసాలు సంగీతాభిమానులను పులకింప చేశాయి. కొన్ని పాటలు లతా మంగేష్కర్ కంటే ఆశా నే బాగా పాడగలదు అనే పేరూ సంపాదించారు. ఆశా అంత్యక్రియల్లో పాల్గొన్న సినీ ప్రముఖులు ఆమెతో తమ అనుబంధాన్ని తలచుకొని కన్నీరు మున్నీరయ్యారు.ఆశా భోస్లే – ఆర్డీ బర్మన్ కాంబోలో రూపొందిన అనేక గీతాలు ఈ నాటికీ అభిమానులను పులకింప చేస్తూనే ఉన్నాయి. దాసరి నారాయణరావు 'పాలు–నీళ్ళు'లో తొలిసారి తెలుగు పాట పాడిన ఆశా భోస్లే, తరువాత మరికొన్ని తెలుగు చిత్రాల్లోనూ తన గానంతో ఆకట్టుకున్నారు. వెంకటేశ్ 'పవిత్రబంధం' మూవీలో తెరపైనా కనిపించారు ఆశా. తన భర్త ఆర్డీ బర్మన్ బాణీల్లో రూపొందిన 'చిన్నికృష్ణుడు'లో బాలుతో కలసి పాడిన యుగళగీతం తనకెంతో ఇష్టమని చెప్పేవారామె. యావద్భారతంలోని సంగీతాభిమానులను దుఃఖసాగరంలో ముంచుతూ ఆశా దివికేగారు. ఆమె పాట మాత్రం మనతోనే ఉంది. ఆ మధురం మనకు ఆనందం పంచుతూనే ఉంటుంది.

## ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం

### టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు

నిర్మల్, న్యూస్‌వార్ ప్రతినిధి

పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు.

### సీఎం రేవంత్ వ్యాఖ్యలు బాధాకరం...

తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

## సమ్మెపై ఆలోచించండి.. తొందరపడొద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్( స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. ఈరోజు సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

## హోర్ముజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలతో గ్లోబల్ ట్రేడ్‌పై చైనా ఆందోళన

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి ) కేంద్రంగా అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ జలసంధిపై నౌకాదళ దిగ్బంధనాన్ని ప్రకటిస్తామని హెచ్చరించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. దీనిపై చైనా తీవ్రంగా స్పందిస్తూ, అంతర్జాతీయ వాణిజ్యానికి ఆటంకం కలగకుండా అడ్డంకులు లేని మార్గాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చింది. ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలు విఫలం కావడంతో, ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ కఠిన నిర్ణయాల వైపు అడుగులు వేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ ఓడ రేవులకు వెళ్లే లేదా అక్కడి నుంచి వచ్చే నౌకలను అడ్డుకుంటామని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఇరాన్ అంతర్జాతీయ చమురు సరఫరాను అడ్డుకుంటూ ప్రపంచాన్ని బెదిరిస్తోందని ట్రంప్ ఆరోపిస్తున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజువీ) ఇప్పటికే ఇరాన్ తీర ప్రాంతాల్లో దిగ్బంధనాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది.చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన సమావేశంలో ఈ విషయంపై స్పందించారు. హోర్ముజ్ జలసంధి కేవలం ఒక ప్రాంతానికి సంబంధించినది కాదని, ఇది ప్రపంచ వాణిజ్యం , ఇంధన భద్రతకు వెన్నెముక అని పేర్కొన్నారు. ఉద్రిక్తతలు తగ్గించి, అన్ని పక్షాలు శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో దాదాపు ఐదింట ఒక వంతు ఈ జలసంధి ద్వారానే జరుగుతుంది. ఒకవేళ ఇక్కడ దిగ్బంధనం జరిగితే చమురు ధరలు ఆకాశాన్ని తాకుతాయని, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని చైనా హెచ్చరించింది.మరోవైపు, చైనా.. ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో, ట్రంప్.. చైనాపై 50 శాతం టారిఫ్‌లు



విధిస్తామని బెదిరించారు. అదే సమయంలో, ఇరాన్ నుంచి చమురు కొనడం మానేస్తే, అమెరికా లేదా వెనిజులా నుంచి తక్కువ ధరకు చమురు సరఫరా చేస్తామని కూడా ట్రంప్ ఒక ఆఫర్ ఇచ్చారు.ప్రస్తుతం హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న అనిశ్చితి వల్ల గ్లోబల్ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. చైనా ఈ విషయంలో తలదూర్చడం వల్ల, రానున్న రోజుల్లో అమెరికా తన దిగ్బంధన నిర్ణయాన్ని ఎంతవరకు అమలు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## మంగ్లీ కేసు: అడ్వకేట్ సుబ్బారావుకు డ్రంకెన్ టెస్ట్.. పోలీసులు ఏమన్నారంటే.?

హైదరాబాద్,


: ప్రముఖ గాయని మంగ్లీ కేసులో బాధితుల తరపున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు ఈరోజు (సోమవారం) ఉదయం వచ్చా రు. ఈ క్రమంలో ఆయనకు పోలీసులు డ్రంకెన్ టెస్ట్ చేశారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ క్లారిటీ ఇచ్చారు.

### డ్రంకెన్ టెస్టులో అడ్వకేట్ సుబ్బారావుకు 27 పాయింట్లు..

ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడారు. అడ్వకేట్ సుబ్బారావు మద్యం సేవించారనే అనుమానం తమకు వచ్చిందని.. అందులో భాగంగానే ఆయనకు డ్రంకెన్ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఈ టెస్టులో ఆయనకు 27 పాయింట్లు వచ్చాయని వెల్లడించారు. ఆయన మద్యం సేవించి పోలీస్ స్టేషన్‌కు రావడంతో.. చర్యలు తీసుకునే విషయంపై పరిశీలిస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాపర్టీ.. పోలీస్ స్టేషన్‌కి వచ్చేవారికి కొన్ని నిబంధనలు వర్తిస్తాయని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు.

### ఆధారాలు ఇవ్వలేదు..

ప్రముఖ గాయని మంగ్లీ తనను బెదిరించారని అడ్వకేట్ సుబ్బారావు ఫిర్యాదు చేశారని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. అతను ఇచ్చిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. అందుకు తగిన ఆధారాలు ఇవ్వాలని ఆయనకు సమాచారం ఇచ్చామని.. ఇప్పటికీ అడ్వకేట్ ఆధారాలు ఇవ్వలేదని అన్నారు. మంగ్లీ కూడా అడ్వకేట్ సుబ్బారావు తనపట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారని అన్నారు. ఆమె ఫిర్యాదుపై న్యాయస్థానం నుంచి అనుమతి వచ్చాక ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు.




## సిఎం భార్యపై సంచలన ఆరోపణలు.. సుప్రీంను ఆశ్రయించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ:

అస్సాం ముఖ్యంత్రి హిమంత బిశ్వా శర్మ భార్య రినీకీ శర్మపై కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా సంచలన అరోపణల కేసులో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పవన్ ఖేరాకు తాత్కాలిక ఉపశమనం కల్పిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ అస్సాం ప్రభుత్వం సుప్రీంలో అప్పీల్ దాఖలు చేసింది.. పవన్ ఖేరాకు హైకోర్టు మంజూరు చేసిన వారం రోజుల ట్రాన్సిట్ ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరింది. ఈ కేసును తక్షణమే విచారణకు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎదుట బుధవారం నాడు విచారణ జరపాలని అభ్యర్థించింది. అస్సాం సిఎం హిమంత బిశ్వా శర్మ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి తనపై అస్సాంలో కేసు నమోదు కావడంతో, కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా అరెస్టు నుంచి రక్షణ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఏప్రిల్ 5న, రినికి భూయాన్ శర్మ బహుళ పాస్‌పోర్ట్‌లు కలిగి ఉన్నారని, విదేశాలలో ఆస్తులు కలిగి ఉన్నారని ఖేరా ఆరోపించారు. ఏప్రిల్ 9న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో ఈ వివరాలు వెల్లడించలేదని కూడా ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదులో, ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రకటనలు చేసినందుకు సెక్షన్ 175, మోసానికి సంబంధించిన సెక్షన్ 318 వంటి భారతీయ న్యాయ సంహిత (దీచీ)లోని పలు నిబంధనల కింద అభియోగాలు ఉన్నాయి. అయితే, తాను అరెస్టు అయ్యే అవకాశం ఉందనే ఆందోళనలతో ఖేరా ఏప్రిల్ 7న ముందస్తు బెయిల్ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌లో తన నివాస చిరునామాగా హైదరాబాద్‌ను పేర్కొంటూ, ఒకవేళ పోలీసులు తనపై చర్య తీసుకుంటే చట్టపరమైన రక్షణ కల్పించాలని అభ్యర్థించాడు.

## టెట్ 2026 నోటిఫికేషన్ విడుదల..

డిఎస్సి అభ్యర్థులకు గుడ్ న్యూస్. సోమవారం(ఏప్రిల్ 13) తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) 2026 నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్ లైన్ లో ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక, జూన్ 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు సబ్జెక్టుల వారిగా పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలు కంప్యూటర్ అధారిత పద్ధతి(సిబిటి)లో నిర్వహిస్తారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# ఏది సత్యం, ఏది మిథ్య ఓ మహాత్మా!

థ్రిల్లర్ అంటే ఇదీ! భారతీయులు 7వ తేదీ మంగళవారం రాత్రి నిద్రపోయే సమయానికి, ఇక తెల్లవారి నిద్రలేచే వేళకు ఈ భూగోళంపై ఇరాన్ అనే దేశం ఉండబోదనుకున్నారు. తీరా నిద్ర లేచే సరికి, అదేమీ లేదని, తన ప్రళయ భీకరమైన దాడులను రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నానని అమెరికా అధ్యక్ష మహాత్ముడు ప్రకటించారు. అమ్మయ్య అని నిట్టూర్చి కాలకృత్యాలు తీర్చుకుని ఉపాహారాల కోసం కూర్చున్న వారికి, ఇరాన్ షరతులు నాన్సెన్స్ అనే మాట వైట్‌హౌస్ నుంచి వినిపించింది. లంచ్ వేళకు ఏమయేదీ ఎవరికీ తెలియదు. బహుశా ట్రంప్‌కు కూడా. అంతేకాదు కాల్పుల విరమణను అదే రోజు ఇజ్రాయెల్ ఉల్లంఘించటంతో 11వ తేదీన పాకిస్థాన్‌లో చర్చలు అనుమానాస్పదమైపోయాయి. ఈ మాట అనటం ఎందుకంటే, దాడుల విరమణకు మధ్యవర్తిత్వం తీసుకున్న పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియేలు అందుకు సంబంధించి ఎవరి షరతులేమిటో వాషింగ్టన్, టెహరాన్‌ల మధ్య పత్రాలు, మాటలను కొన్ని రోజులుగా బట్వాడా చేస్తున్నాయి. బట్వాడా చేయటం తప్ప వారు తమ ప్రతిపాదనలేవీ ముందుంచటం లేదు. ఆ విధంగా అమెరికా, ఇరాన్‌ల పరోక్ష మంతనాలు ముందుకు సాగుతూ, వెనుకబడుతూ వస్తున్నాయి. పైకి మాత్రం ఇద్దరూ అవునని, కాదని అంటూ వచ్చారు. ఒకరి కొకరు చేసుకుంటూ వచ్చిన హెచ్చరికలు ఎదుటి పక్షంపై ఒత్తిడిని పెంచేందుకు, తమ షరతులకు అనుకూలంగా లొంగదీసేందుకన్నది ఒక అభిప్రాయం. అదే సమయం లో, చివరన ట్రంప్ ఇరాన్ నాగరికతనే రాత్రికి రాత్రి తుడిచిపెట్టగలమని, ఆ దేశం ఇక కోలుకోలేదనే స్థాయికి వెళ్లటం నిజంగానే తీవ్రమైన ఆందోళనలను కలిగించింది. అంతవరకు వాడని ఆయుధాలను ఇక వాడగలమన్న ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మాటలతో అణ్వస్త్ర ప్రయోగమా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ట్రంప్ ఒక పిచ్చివాడివలే ఎపుడేమైనా చేయగలడనే అభిప్రాయం ఇప్పటికీ అంతటా ఏర్పడింది. అటువంటి పనులు ఈ 14 మాసాలలో అనేకం కనిపించాయి. ఇరాన్ విషయమై నిష్కారణంగా దాడులు మొదలు పెట్టటమేగాక నానాటికీ రెచ్చిపోతున్నారు. వెనిజులా వలె రెండు రోజుల్లో తేలిపోతుందనుకున్నది ఇరాన్ ప్రతిఘటనతో అయిదు వారాలు గడిచినా కొనసాగుతుండటం ట్రంప్ వంటి అహంభావికి భరించలేనిదిగా మారింది. మరొక వైపు ఇజ్రాయెల్ అజెండా ఉండనే ఉంది. దాని ప్రకారం ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలి. ఇక అణ్వస్త్ర ప్రయోగం అమెరికా లోగడ ఒకసారి చేయటమే గాక, కొరియా యుద్ధంలో, వియత్నాంలో అఫ్ఘానిస్థాన్‌లోనూ చేసేందుకు సన్నాహాలు జరిపారు. పస్తుతం ఇరాన్ ప్రశ్న పశ్చిమాసియా, బహుళ ధ్రువ ప్రపంచ నిరారణ, పెట్రోడాలర్ ఆధిపత్యం, అక్కడి చమురును స్వాధీనం చేసుకోవటం, ఆ ప్రాంతమంతటా ఇజ్రాయెల్‌కు ఎదురు లేకుండా చేయటం, తమ ప్రత్యర్థులైన రష్యా, చైనాలకు అక్కడ ఒక మిత్ర దేశం లేకుండా చూడటం, క్రమంగా బలహీనపడుతున్న అమెరికా ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవటం వంటి అనేక అంశాలతో ముడిబడి ఉన్నది. ఇవన్నీ మామూలు విషయాలు కావు. అందువల్ల, ఇరాన్‌ను రాత్రికి రాత్రి ఒక నాగరికతగానే తుడిచి పెట్టగలమన్న మాటలు, ముఖ్యంగా ట్రంప్ వంటి పిచ్చివాడి నోటి నుంచి వచ్చినపుడు ఉపేక్షించగలవి కావు. తీరా ఇపుడు 7వ తేదీ రాత్రి నుంచి 8వ తేదీ రాత్రికి మధ్య నాలుగు విధాలైన పరిణామాలు కనిపించాయి. ఈ వ్యాసం వెలువడే వేళకు మరేమి జరిగేదీ, పైన అనుకున్నట్లు, ట్రంప్ సైతం చెప్పజాలరు. ఇరాన్‌తో పాటు ప్రపంచం దేనికైనా సిద్ధపడి ఉండాలి. 27లక్షల మందికి ఓటు లేనట్టేనా? దానినట్లుంచి మొదట ప్రస్తావించుకున్న విషయానికి వస్తే, ఎవరి షరతులు ఏమిటో ఉభయ పక్షాలకు ఎప్పటికపుడు తెలుస్తున్నపుడు 7వ తేదీ అర్ధరాత్రి తర్వాత 15 రోజుల దాడుల విరమణ ప్రకటించిన అమెరికా అధ్యక్షునికి ఇరాన్ షరతులు ఏమిటో తెలిసే ఉండాలి కదా? ఆ విషయమై ఇజ్రాయెల్‌ను కూడా సంప్రదించే ఉంటారు కదా? అటువంటపుడు అన్నీ తెలిసి కూడా దాడుల విరమణ ప్రకటించినపుడు, తర్వాత కొద్ది గంటలకే నాన్సెన్స్ అనటానికి అర్ధమేమిటి? ఇజ్రాయెల్ ఉల్లంఘనలు ఎందువల్ల? ఇంతకుముందు కూడా అమెరికా 10 షరతులు, ఇరాన్ 5 షరతులు, చివరకు అదేమీ ముందుకు సాగకపోవటం తెలిసిందే. అప్పటి దౌత్యం కూడా పాకిస్థాన్ ఈజిప్టు, తుర్కియేల ద్వారానే జరిగింది. ఆ ప్రయత్నాలు విఫలం కావటానికి కారణం రెండు పక్షాల షరతులు కూడా అసాధ్యం ఉండటం. వాటిని చూసిన వారికి ఇక చర్చలతో నిమిత్తం లేకుండానే అది ముందుకు నడిచే వ్యవహారం కాదని అర్థమైపోయింది. అయినా 48 గంటల గడువు, 5 రోజుల గడువు, 10 రోజుల గడువు అంటూ ఎవరికీ నమ్మకం కలగని నాటకాలు సాగాయి. మరిన్ని కనుగొనండి జ్యోతిష్య సేవలు వీడియో వార్తలు ఆంధ్రప్రదేశ్ వార్తలు అయితే గమనించదగ్గది ఒకటి ఈసారి కనిపిస్తున్నది. అది 15 రోజుల యుద్ధ విరమణ ప్రకటన. ఇది తగినంత కాలం అన్నది ఒకటైతే, ఇటువంటిది ఈ నెలన్నర యుద్ధంలో జరగలేదనేది మరొకటి. షరతులను గమనిస్తే మాత్రం అవి పోయిన మారుకన్న అసాధ్యంగా కనిపిస్తున్నాయి. అమెరికా అనటం ఇరాన్ తన అణుశుద్ధిని పూర్తిగా ఆపివేసి, ఇప్పటికే శుద్ధి అయిన యురేనియంను అప్పగించి శుద్ధ కేంద్రాలను నిర్మూలించటం. ఇరాన్ అనటం యురేనియం శుద్ధికిగల తన హక్కును గుర్తించటం. అదే విధంగా హర్మూజ్ పూర్తిగా స్వేచ్ఛాయాన మార్గం కావాలన్నది అమెరికా షరతు కాగా, ఆ మార్గంపై సార్వభౌమాధికారం తమది అయి, అటు నుంచి ప్రయాణించే నౌకలపై సుంకం విధించే అధికారం ఉండాలన్నది ఇరాన్ షరతు. దానితోపాటు, ఆ ప్రాంతమంతటి నుంచి అమెరికన్ సేనలు నిష్క్రమించాలని, ఆంక్షలన్నీ ఎత్తివేయాలని, ఇంతకాలం జరిగిన నష్టాలకు పరిహారం చెల్లించాలని, తమ భద్రతకు పూర్తి భరోసా ఉండాలని, లెబనాన్‌పై కూడా దాడులు ఆపాలని, ఇదంతా కాల్పుల విరమణ రూపంలో తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా సమస్య పరిష్కారంగా జరగాలని ఇరాన్ కోరుతున్నది. కాల్పుల విరమణ ఎప్పుడూ ఇష్టం లేని ఇజ్రాయెల్ గతంలోనూ చర్చల ప్రక్రియను భంగపరిచినట్లు, ఈసారి కూడా వెంటనే లెబనాన్, ఇరాన్‌లపై దాడులు మొదలుపెట్టింది. మరిన్ని కనుగొనండి యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ వార్తాపత్రిక చందా స్థానిక పర్యాటక ప్యాకేజీలు ఇరాన్ పరిస్థితి, ఉద్దేశాలు, షరతులు అన్నీ మొదటి నుంచి స్పష్టంగానే ఉన్నాయి. అందులో దాపరికాలు లేవు. వారికి కావలసింది తమ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమతను, అంతర్జాతీయ చట్టాల ప్రకారం లభించే హక్కులను కాపాడుకోవటం మాత్రమే. అంతేతప్ప పొరుగుదేశాలపై, వారి వనరులపై ఆధిపత్యం కాదు. తమ వనరులు తాము ఉపయోగించుకున తమ పద్ధతిలో అభివృద్ధి చెందటం. బయటిశక్తులు కొన్ని దశాబ్దాలుగా అందుకు భంగకారంగా వ్యవహరిస్తున్నాయి. మొదటి బ్రిటన్, తర్వాత బ్రిటన్‌తోపాటు అమెరికా, ఇపుడు అమెరికాతో కలిసి ఇజ్రాయెల్. తమ ఆధిపత్యం కోసం అక్కడి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని 1953లో కూలదోసిన తర్వాత, వరుసగా లెక్కలేనన్ని ఆంక్షలతో అక్కడి ఆర్థిక పరిస్థితిని, సమాజాన్ని వీలైనంత కకావికలం చేసి, ఇపుడు మళ్లీ పాలనా వ్యవస్థ మార్పు (రెజీఛేంజ్) అంటూ బయలు దేరారు. లేని అణ్వస్త్ర ఉత్పత్తిని (లోగడ ఇరాక్‌లో సామూహిక మారణాయుధాల సాకు పద్ధతిలో, సాకుగా ప్రచారం చేస్తూ ఈ దురాగతాన్నంతా సాగిస్తున్నారు. ఇదంతా ఇప్పటికే ప్రపంచానికి అర్థమైపోయింది. అమెరికన్ ప్రజలకు కూడా. అందుకే ఈ దాడులలో అమెరికాకు సహకరించేందుకు యూరప్, జపాన్, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా వంటివి సైతం నిరాకరించటం తెలిసిందే. అంతర్గతంగా ట్రంప్ ప్రజాదరణ దారుణంగా పడిపోతున్నది. యుద్ధ ప్రభావాలు ప్రపంచ ఆర్థికంపై చూపుతున్న ప్రభావాలు తెలిసినవే. ఇపుడు అర్థం కావలసింది ఒకటున్నది. ఇరాన్ షరతులు అవేనని, గతం కన్న మరికొంత పెరిగాయని తెలుస్తుండగా, అమెరికా అధ్యక్షుడు యుద్ధ విరమణకు ఎందువల్ల అంగీకరించినట్లు? అది కూడా అసాధారణమని తోచే రీతిలో 15 రోజులకు? తన ఆలోచనలలో నిజాయితీతో కూడిన ఉద్దేశాలున్నట్లు నమ్మలేము. ఇజ్రాయెల్ ప్రధానికి అంతకన్న ఉండదు. అమెరికా, ఇరాన్ మధ్య ఇస్లామాబాద్‌లో ప్రత్యక్ష చర్చలు 10వ తేదీన జరుగుతాయంటున్నారు. అందులో అయితే గియితే రాజీ లక్షణాలు కనిపించినా వాటిని భంగపరిచేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉంటుందని వేరే చెప్పనక్కరలేదు. ఫిబ్రవరి 28న మొదలైన ప్రస్తుత యుద్ధానికి ముందు కూడా ఒమన్ మధ్యవర్తిత్వంతో చివరి దశకు వచ్చిన రాజీ చర్చలను భంగపరచింది. ఇజ్రాయెల్ అన్నది రహస్యం కాదు. ఇజ్రాయెల్‌ను అమెరికా గతంలోగాని, ఇపుడుగాని నియంత్రించకపోవటం కనిపిస్తూనే ఉంది.

# క్లీన్ పాలిటిక్స్.. పాజిటివ్ ఓటింగ్

### ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి

### ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి

### కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్’

### శిక్షణా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి**

పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. ’క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి’ అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## సీమ జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు ప్రాధాన్యం

**అమరావతి,**

:ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సెలవుల కారణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోకుండా, కూటమి ప్రభుత్వం 'డ్రై రేషన్' పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులు వేసవి సెలవుల్లో పౌష్టికాహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఏపీ కూటమి ప్రభుత్వం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. సాధారణంగా పాఠశాలలు ఉన్నప్పుడు మధ్యాహ్న భోజనం అందుతుంది, కానీ సెలవుల్లోనూ వారి ఇంటికే రేషన్ పంపే డ్రై రేషన్ కార్యక్రమాన్ని తొలిసారిగా ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సెలవుల్లో పౌష్టికాహార లోపానికి గురికాకుండా చూడటమే ఈ పథకం లక్ష్యం. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, ప్రకాశం జిల్లాల్లోని 51 కరువు మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎంపిక చేసిన కరువు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఈ డ్రై రేషన్ అందజేస్తారు. ప్రాథమిక స్థాయి (1–5 తరగతులు) ఉన్నత పాఠశాల స్థాయి (6–9 తరగతులు) విద్యార్థులకు ఈ డ్రై రేషన్ అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి సెలవుల కాలానికి సరిపడా కింది వస్తువులను పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల పిల్లలకు 4 కిలోలు, ఉన్నత పాఠశాల పిల్లలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తారు. ఒక్కో విద్యార్థికి 35 కోడిగుడ్లు, పోషకాల కోసం 21 చిక్కీలు ఇస్తారు. సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. విద్యార్థి లేదా వారి తల్లిదండ్రుల ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ లేదా క్షిఖ ధ్రువీకరణ ద్వారానే సరుకులు అందజేస్తారు. పంపిణీ పూర్తయిన వెంటనే ఆ వివరాలను ప్రభుత్వం కేటాయించిన మొబైల్ యాప్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ పక్రియను నేరుగా పర్యవేక్షిస్తారు. సెలవుల్లోనూ విద్యార్థుల ఆరోగ్యం, పోషణ బాధ్యతను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం వేలమంది విద్యార్థుల కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తోంది.

## పోలీసుల నుంచి పారిపోయే యత్నం

### కాల్పుల్లో నిందితుడు వెంకటేశ్ కాలుకు గాయాలు

**కడప,**

ఖాజీపేట విద్యార్థిని రామకీర్తనను చంపిన ప్రేమోన్మాది వెంకటేష్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. నిందితుడిని మైదుకూరు నుంచి తీసుకెళుతుండగా.. బాసాపురం చెక్‌పోస్ట్ దగ్గర పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అడ్డుకోవటంతో వారిపై దాడి చేశాడు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే సీఐ వంశీధర్ నిందితుడిపై కాల్పులు జరిపారు. దీంతో నిందితుడి కాలికి గాయం అయింది. పోలీసులు అతడిని కడప రిమ్స్‌కు తరలించారు. కడప జిల్లాలోని ఖాజీపేట మండలం ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్ అనే యువకుడు, అదే మండలం ఖాజీపేట అగ్రహారానికి చెందిన రామకీర్తనను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసేవాడు. ఇందుకు బాలిక నిరాకరించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. శుక్రవారం మధ్యాహ్నం బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అక్కడికి వెళ్లాడు. పెళ్లి చేసుకోమంటూ ఒత్తిడి తెచ్చాడు. బాలిక ఇందుకు ఒప్పుకోకపోవటంతో ఆగ్రహానికి గురయ్యాడు. వెంటతెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడికి దిగాడు. బాలిక గొంతు కోసి అక్కడినుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బాలిక తండ్రి శ్రీనివాసులు హుటాహుటిన ఇంటికి వెళ్లాడు. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆమెను చేతులతో మోసుకొని వాహనంలోకి చేర్చాడు. కూతురిని కడప రిమ్స్‌కు తరలించే ప్రయత్నం చేశాడు. కొనఊపిరితో ఉన్న బాలిక వెంకటేశ్‌తో పాటు ప్రవీణ్ అనే వ్యక్తి పేరును తండ్రికి చెప్పింది. మార్గం మధ్యలో చెన్నూరు వద్ద ప్రాణాలు కోల్పోయింది.

## న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విశాఖపట్నం**

చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## బ్రోకర్ దందాలో బెదిరింపులు

### వీడియోలు తీసి భారీగా వసూళ్లు

### మాచర్ల ఎస్ఐ సస్పెన్షన్

**పల్నాడు ,**

పోలీసులంటే సమాజానికి రక్షణగా నిలవడంతో పాటు, ఎలాంటి సందర్భం ఎదురైనా ప్రజలకు తామున్నామంటూ రక్షణగా నిలుస్తుంటారు. అలాంటి పోలీసులే గాడి తప్పితే సమాజం ఏమవుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా అలాంటి పనే చేసిన ఓ పోలీసు.. ఆ వృత్తికే కళంకంగా మారాడు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో చివరికి సస్పెన్షన్‌కు గురయ్యాడు. అతను చేసిన పని చూసి డిపార్ట్‌మెంట్ మొత్తం ముక్కున వేలేసుకుంటోంది. మాచర్ల ఏఎస్సై శ్రీనివాసరావుపై సస్పెషన్ వేటు పడింది. విద్యార్థినిలు, మహిళలను వేధిస్తుండడంతో ఉన్నతాధికారులు అతనిపై చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో పర్యాటక ప్రదేశాలకు వెళ్లే విద్యార్థినిలు, మహిళలను ఏఎస్సై శ్రీనివాసరావు టార్గెట్ చేశాడు. . ప్రేమ జంటల వీడియోలు తీసి బెదిరింపులకు దిగేవాడు. అడిగినంత డబ్బు ఇవ్వాలని, ఆపై తన కోరిక తీర్చాలని బెదిరించేవాడు. తాను చెప్పినట్లు వినకపోతే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానంటూ హెచ్చరించేవాడు. మాచర్ల మండలానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ కూడా ఏఎస్సైకు సహకరించాడు. వీడియోలు తీసి శ్రీనివాసరావుకు పంపేవాడు. వీరిద్దరూ కలిసి ఈ దందా మొదలు పెట్టారు. ఇటీవల స్థానిక వ్యాపారి ఒకరు ఓ మహిళతో వెళ్లారు. వారిద్దరు సన్నిహితంగా ఉన్న వీడియోలను తీసి నగదు వసూలు చేశారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉండడం, అతని ఆగడాలు పెరిగిపోవడంతో పాపం పండింది. ఏఎస్సై వీడియోలు సోషల్ మీడియాలో లీక్ కావడంతో వారి దందా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం కాస్తా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో విచారణ చేపట్టి ఏఎస్సై శ్రీనివాసరావును విధుల నుంచి తొలగించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి -సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



న్యూస్ వార్ చౌటుప్పల్ :

అల్లందేవిచెర్వు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య రాజు మాట్లాడుతూ గ్రామంలో బైకులు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,లైసెన్సు లేని మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని రోడ్డు భద్రత విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించారు, ప్రజలు రోడ్డు భద్రత సూత్రాలను పాటింప చేసేందుకు రోడ్డు భద్రత నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్, ఉప సర్పంచ్ ముక్కర్ల కవిత,అంతటి సురేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,సుర్వి సురేష్ గౌడ్, ముక్కర్ల స్వామి యాదవ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి అలివేలు,సుర్వి లావణ్య,సుర్వి ప్రేమలతను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తదనంతరం గ్రామ సభకు హాజరైన వారిచేత గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ రోడ్డు భద్రత అవగాహన మీద ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బ్రహ్మచారి,వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్,గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన, సుర్వి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లందేవిచెర్వు విద్యుత్ సమస్యలకు పరిష్కారం

న్యూస్ వార్

గతకొన్ని సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్యరాజు గౌడ్ చొరవతో నేటికి పరిష్కారం లబించింది. లోడ్ ఎక్కువ పడడం వలన గ్రామంలోని కరెంటు వైర్లు వేడెక్కి తెగిపోవడంతో తరచుగా జరుగుతుంది. గుండు లింగస్వామి ఇంటి దగ్గర ఉన్న కరెంటు వైర్లు అనేకసార్లు తెగిపడి విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలగడమే కాకుండా ప్రజలకు కూడ ప్రమాదకరంగా మారటం జరిగేది. గ్రామంలోని ముత్యాలమ్మ గుడి నుండి పాత ఊరుకు వెళ్లే కరెంటు లైన్లు వదులై వేలాడుతు ఉండడాన్ని సర్పంచ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లగా స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ దివ్య ఆదేశాల మేరకు గ్రామ లైన్మెన్ గణేష్ నేతృత్వంలో నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది, దీనితోపాటు మిగతా సమస్యలను కూడా అతి తొందరలో పరిష్కరిస్తామని ఏఈ దివ్య మరియు లైన్మెన్ గణేష్ గ్రామ సర్పంచ్ కు పాలకవర్గానికి సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్,వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్,గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది. విద్యుత్ సిబ్బంది పెంట ఉండి లైన్లను మార్పించటం జరిగింది.



## విద్యార్థులను సన్మానించిన మర్రిగూడ ఎంఈఓ



న్యూస్ వార్ :

మర్రిగూడ మండల మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మండల ఎంఈఓ శారద, పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయాలు మొదటి మెట్టు మాత్రమేనని, ఇకపై మరింత ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే వారు ఇంకా ఉన్నత స్థాయిలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సిపిఐ

### నిజామాబాద్ గాంధీ గంజి ప్రజలతో జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య

న్యూస్ వార్ నిజామాబాద్ :

సిపిఐ పార్టీ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో 32వ డివిజన్ మరియు గాంధీ గంజ్ లో ఇంటింటికి సిపిఐ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. ఓమయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కార్మిక సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించాలని సిపిఐ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యలపై పోరాడే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ నిర్వహించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా సిపిఐ పార్టీ సాధిక సహాయం చేయడంతో పాటు కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘురాం నాయక్, గోవర్ధన్, సాయిలు, సత్యనారాయణ, రాజు, స్వామి, సలీం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సమస్యల పై నిరంతర పోరాటం

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

న్యూస్ వార్ చౌటుప్పల్:

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వం చేర్పించడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ తెలిపారు అన్ని మండలాల్లో గ్రామాలలో కూడ సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు 2500 ఇస్తానని ఇవ్వలేదని చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇవ్వలేదని అవి ఎప్పుడు ఇస్తారు అని అన్నారు. మహిళా సమస్యల పైన నిరంతరం పోరాడేది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అని మహిళలు ఐద్వా లో అధిక సంఖ్యలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, పట్టణ నాయకురాలు చింతల రజిత, సుజాత, ప్రశాంతి, లావణ్య, అమరావతి, ఉష, శ్రావణి ,సరిత తదితరులు పాల్గొన్నారు.



## పేదోడి సొంతింటి కళ ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

### కాసరం పల్లిలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ,చిన్నకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఎల్లయ్యపల్లీ గ్రామపంచాయతీ మధిర కాసారం పల్లీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అయినటువంటి బొల్లం లావణ్య, శ్రీనివాస్ రెడ్డిల గృహప్రవేశనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజక వర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి సారథ్యంలో పేదోడి సొంతఇంటి కళ నెరవేర్చలానే సంకల్పంతో చిన్నకోడూరు మండలంలోని వున్నా అన్నీ గ్రామపంచాయతీలకు ఎలాంటి పైరవిలకు తావు లేకుండా, పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు మొదటి విడతగా సుమారు గా 500 కు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా నిజమైన అర్హులు ఇంకా ఉంటే కూడా వచ్చే 2 వ విడుతలో కూడా అవకాశం కల్పించి పక్క ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు మరియు పేదోడి సొంతింటి కళ నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్, ఎల్లయ్య పల్లి ఉప సర్పంచ్ మీసం రాజు మౌనిక, వార్డ్ మెంబర్ ఉడుత జయంత్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడుత ప్రశాంత్, మాసం శేషు, ఉడుత వేణు డైరెక్టర్లు నముండ్ల వినోద్ , రాజవర్ధన్ రెడ్డి, విజయ్ రెడ్డి, పాకాల భూపతి రెడ్డి, రాగుల అశోక్, మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సందబోయిన పరిశరములు , ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ పొన్నాల రాజేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ ఎదగని లహర్, సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్, నంగునూరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తప్పెట శంకర్,టౌన్ ప్రెసిడెంట్ అత్తు ఇమామ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వహబ్, సీనియర్ నాయకులు కాలిమొద్దీన్, ఎర్ర మహేందర్, రాకేష్, పాల్గొనడం జరిగింది.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,